# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 10, మే 2023 8 పేజీలు




## జర్నలిస్టుల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘం సభ్యులు

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :** ఆదిలాబాద్ లోకసభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం కాగజ్‌నగర్‌కు వచ్చిన మత్స్య, పాడి పరిశ్రమ, డైరీ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం ఇచ్చారు.



వినతిపత్రం అందిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు

2 లో..



వివరాలు 2 లో..

# ఉష్ణమే కదా అని ఊరుకుంటే ప్రాణాలను... హరిస్తుంది

వేసవిలో విజృంభించే వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ మార్గాలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం ఎండలు భగభగ మండుతున్నాయి బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు ఉష్ణమే కదా అని ఊరుకుంటే అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి వేసవిలో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. సాధారణంగా ఎండాకాలం రాగానే కేవలం ఉష్ణాగ్రతలు బాగా పెరిగిపోయి ఇబ్బందులు తలెత్తుతాయని భావిస్తుంటాం. కానీ కేవలం వేడి పెరగడమే కాకుండా పలు రకాల వ్యాధులు, ఆరోగ్య సమస్యలు కూడా విజృంభిస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు, చర్మ సమస్యలు, కలరా, విరేచనాలు, వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటివి ఎక్కువగా దాడి చేస్తాయి.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, డైరీ శాఖ మంత్రి పురుషోత్తం జూపాల



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పురుషోత్తం జూపాల

2 లో..

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :** కుమ్రం భీం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన లోక్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మత్స్యశాఖ పశు సంవర్ధక శాఖ, డైరీ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల డాడానగర్ ప్రాంతంలోని కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## నిరుద్యోగ యువత పోటీ పరీక్షలలో విజయం సాధించాలి



2 లో..

--జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతీ, యువకకులు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరాక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు పొందాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ కళాశాల భవనంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు టి.ఎస్.ఎస్.టి స్టడీ సర్కిల్ సౌజన్యంతో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత శిశ్రీణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు.

## షాపింగ్ మాల్లో సందడి చేసిన వెండితెర అందాల తార హనీరోజ్



2 లో..

## ప్రతి ఖాతాదారుని బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయాలి

2 లో..



.. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :**

బ్యాంకులలోని ప్రతీ ఖాతాదారునికి బ్యాంకు ఖాథాకు ఆధార్, మొబైల్ నెంబర్ అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితోక లిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పరిశ్రమల శాఖలు, బ్యాంకర్లతో సమీక్ష స మావేశం నిర్వహించారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** త్రిశూల్ పహాడ్ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకొని అనంతరం పటేల్ గార్డెన్‌లో నిర్వహించిన లోక్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొని ముందుగా వివిధ సంఘాల నాయకులతో సమావేశమై వారు వచ్చినటువంటి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేరేంద్ర మోదీ పరిపాలనలో జరుగుతున్నటువంటి అభివృద్ధిలో భాగంగా సర్పంచ్‌ని అడిగిప్పుడు నజ్రూల్‌నగర్ గ్రామపంచాయతీకి రోడ్ల కోసం కోటి రూపాయలు నిధులు ఎఆర్‌జీఎస్ సీసీ రోడ్ల కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు ఉన్నటువంటి ముఖ్యమంత్రులే ప్రకటించింద్రు మేము 15 రూపాయలు ఇస్తే కిందిదాక సరిపోయేసరికి రూపాయలు మిగిలేవి అని వారు ఆ విషయాన్ని తెలుపుతూ నేరుగా డిల్లీ రూపాయి ఏసిన గ్రామ పంచాయతీకి నేరుగా



రూపాయి వస్తుందని సర్పంచ్‌లకు రావల్సిన బిల్లుల కోసం ఎమ్మెల్యేల చుట్టు తిరిగకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారని అన్నారు. ఎంతో పారదర్శకమైన పాలన అందిస్తున్న జిల్లాలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు విషయానికి వస్తే రైతుల దగ్గర నుండి తక్కువ ధరలకు భూమిని తీసుకొని కొన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి కాలువలు తవ్వి రీచార్జ్ ప్రాజెక్టులు కట్టకుడా ప్రజలను మోసం చేసిన తీరుని గుర్తు చేశారు. ఇగ తెలంగాణ రాష్ట్రం విషయానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బంగారు తెలంగాణ ఏర్పడుతుందని ప్రజలందరూ ఆశతో ఉంటే సీఎం పదవిపై కూర్చొని కేసీఆర్ తన సొంత కుటుంబాన్ని బంగారు కుటుంబంగా ఏర్పాటు చేసుకుని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని, మన సిర్పూర్ తాలూకాలో అంబేద్కర్ సృజన స్రసవంతి పేరు మీద ఉన్నటువంఇ ప్రాజెక్టుని ఇక్కడి నుండి కాళేశ్వరానికి తరలించి మన తాలూకాకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. అంతేకాదు తెలంగాణ రాష్ట్రం మంతట అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు కానీ ఎక్కడో పంజాబ్‌లో ముంబైలో అక్కడున్నటువంటి రైతులకు ఐదు లక్షల చెక్కులు ఇచ్చి అక్కడున్న రైతులను ఆదుకుంటా అని చెప్పాడు అని ఎద్దేవ చేశారు. రానున్న రోజులో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పి బీజేపి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్‌స్థాయి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉష్ణమే కదా అని ఊరుకుంటే ప్రాణాలను హరిస్తుంది

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఈ సంవత్సరం ఎండలు భగభగ మండుతున్నాయి బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు ఉష్ణమే కదా అని ఊరుకుంటే అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి వేసవిలో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.సాధారణంగా ఎండాకాలం రాగానే కేవలం ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోయి ఇబ్బందులు తలెత్తుతాయని భావిస్తుంటాం. కానీ కేవలం వేడి పెరగడమే కాకుండా పలు రకాల వ్యాధులు, ఆరోగ్య సమస్యలు కూడా విజృంభిస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు, చర్మ సమస్యలు, కలరా, విరేచనాలు, వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటివి ఎక్కువగా దాడి చేస్తాయి. ఇక గుండెపోటు వంటి సమస్యలు కూడా ఎండాకాలంలో ఎక్కువ ప్రభావం చూపుతాయి. మరి వేసవి విజృంభించే వ్యాధులు, తలెత్తే ఆరోగ్య సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో తెలుసుకుందాం.

**--ఆస్తమాతో జాగ్రత్త...**

ఎండాకాలంలో ఆస్తమా మరింత ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా ఆస్తమాతో బాధపడుతున్న పిల్లలకు సమస్య తీవ్రతరం అవుతుంది. వేసవి కాలంలో గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండడం వల్ల సూక్ష్మజీవులు, ఫంగస్ వంటివి ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. ఇక ఎండకాలంలో గాలిలో చేరే కాలుష్యం ఎక్కువ సేపు విస్తరిస్తూనే ఉంటుంది. ఈ కారణాలతో ఆస్తమా దాడి తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆస్తమా బాధితులు వేసవి కాలమంతా తమ వెంట ఆస్తమా ఉపశమన ఔషధాలు తప్పనిసరిగా ఉంచుకోవాలి. వీలైనంత వరకు కాలుష్యం, దుమ్ము ఎక్కువగా ఉండే ప్రదేశాలకు వెళ్లకపోవడం మంచిది.

**---విజృంభించే చర్మ సమస్యలు.....**

వేసివి కాలంఓల చర్మ సమస్యలు విజృంభించే అవకాశం ఎక్కువ. దీనికి రెండు కారణాలున్నాయి. వేడి నుంచి శరీరాన్ని రక్షంచడానికి అధికంగా చెమట విడుదల కావడం వంటివి ఒకటైతే..సూర్యరశ్మిలోని అతినీలలోహిత(యూవీ) కిరణాల కారణంగా చర్మంలోని కణాలు దెబ్బతినడం రెండో కారణం. చెమట అధికంగా విడుదల కావడం కారణంగా చర్మంపై తేమ ఎక్కువగా నిలిచి బ్యాక్టీరియా, ఫంగస్ విజృంభిస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముందు నుంచి ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నావారికి.. ఇక యూవీ కిరణాల కారణంగా దెబ్బతిన్న చర్మకణాలు కేన్సర్ కణాలుగా మారే అకాశం ఉంటుంది. దాని వల్ల చర్మ కేన్సర్ తలెత్తుతుంది. ఇది చివరికి తీవ్ర అనారోగ్యానికి దారి తీసే అవకాశమూ ఉంది.

**-శోభి మచ్చలతో మరింత బాధ....**

టినియా వర్సికలర్(శోభి మచ్చలు) సమస్య ఉన్నవారికి వేసవిలో ఈ బాధ మరింతగా పెరుగుతుంది. ఉష్ణోగ్రత పెరిగితే చర్మపై ఫంగస్ మరింత ప్రభావవంతంగా మారుతుంది. చర్మంపై మచ్చలు మరింత పెద్దగా అయ్యే అవకాశముంది. విపరీతంగా చెమట పడుతుంది. మచ్చలు ఉన్న చోట దురద, స్వల్పంగా మంట కూడా వస్తుంది. వైద్యులను సంప్రదించి మందులు వాడడం ద్వారా, తరచూ శుభ్రం చేసుకోవడం ద్వారా దీని నుంచి ఉపశమనం పొందవచ్చు.

**---చర్మం కమిలిపోవడం...**

ఎండాకాలంలో వేడి ఎక్కువగా ఉండంతో పాటు సూర్మరశ్మిలోని అతినీలలోహిత (అల్ట్రా వయోలెట్-యూవీ) కిరణాల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుంది. దానివల్ల క్కువ సేపు ఎండలో తిరిగితే చర్మం కమిలిపోతుంది. దీనినే సన్ బర్న్‌గా కూడా పేర్కొంటారు. దీనివల్ల చర్మం కందిపోయి, ఎర్రగా మారుతుంది. చిన్న చిన్న కురుపులు, పొక్కుల వంటివి ఏర్పడి మంటగా ఉంటుంది. ఎండలో చర్మం కమిలిపోకుండా ఉండేదుందకు ఎండ తగలకుండా వస్త్రాలు ధరించడం, సన్ స్క్రీన్ లోషన్లు రాసుకోవడం వల్ల ఫలితం ఉంటుంది.

**--కాక్సాకీ వైరస్ ఇన్ఫెక్షన్....**

వేసవికాలంలో ఎక్కువగా వ్యాపించే వైరస్ ఇది చేతులు, కాళ్లు, నోటి డిసీజ్‌గా పేర్కొనే ఈ ఇన్ఫెక్షన్ పదేళ్లలోపు పిల్లలకు ఎక్కువగా వస్తుంది. జ్వరంగా ఉండడం, గొంతు బొంగురుపోవడం, నోటిలో పుళ్లు, చేతులు, కాళ్లపై చిన్న కురుపులు ఏర్పడడం వంటివి దీని లక్షణాలు.

# నిరుద్యోగ యువత పోటీ పరీక్షలలో విజయం సాధించాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెకటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నందున నిరుద్యోగ యువతీ, యువకులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు ప్రభుత్వమే ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులు గ్రూప్-2,3,4 పరీక్షలలో విజయం సాధించాలని, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఉత్తమ ప్రతిభ చూపి ఉద్యోగాలు పొందాలని, ప్రణాళికతో చదివి పోటీ పరీక్షలకు సిద్దంగా ఉండాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నేపథ్యంలో ఇష్టపడి చదివితే ప్రతి అంశం గుర్తుంటుందని, గ్రామీణ ప్రాంతాల యువతీ, యువకులు పట్టుదలతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం శిక్షణపొందిన యువతీ, యువకులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు.

# ప్రతి ఖాతాదారుని బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులలోని ప్రతీ ఖాతాదారుని ఖాతాకు ఆధార్, మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలని, ఆ దిశగా ఖాతాదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గత వార్షిక సంవత్సరం రుణ నిర్దేశిత లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంకర్లు కృషిఏచయాలని, వ్యవసాయ స్వయం సహాయ సంఘాలు, కార్పొరేషన్ రుణ లక్ష్యాల సాదన దిశగా దృష్టిసారించాలని తెలిపారు. బ్యాంకర్లు ఏపిఎంల సమన్వయంతో క్షేత్రస్థాయిలో రుణ లక్ష్యాల సాధన దిశగా పనిచేయాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాల గ్రూపులకు మంజూరు చేసిన యూనిట్లు, పాల ఉత్పత్తిలో భాగంగా గేదెల కొరకు అందిన దరకాస్తులను పరిశీలించాలని, స్త్రీ నిధిరుణాలు, రైతులకు పంట రుణాలు సకాలంలో మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్‌సి,బిసి మైనార్టీశాఖల రుణాలపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ హనుమంతరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** కరోనా సమయంలో కేంద్రం నిలిపివేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని, ఎప్పటి నుండో హామీకి పరిమితమవుతున్న ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జర్నలిస్టులకు నిర్ధిష్ట గౌరవ వేతనం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొనారు. ఈ సమస్యలను సంబంధిత శాఖ దృష్టికి తీసుకుపోతానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతి రాజేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు టి. సురేందర్‌రావు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నీలి సతీష్, కోశాధికారి జి.కృష్ణమోహన్‌గౌడ్, సభ్యులు ఎం.విష్ణుగౌడ్, నాగేందర్, జర్నలిస్టులు వి. వెంకన్న, జలీల్, జి.మహేష్, కృష్ణరాజుగౌడ్, అలిత్, సమీర్, ఖిజర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర షాపింగ్ మాల్లో సందడి చేసిన వెండితెర అందాల తార హనీరోజ్

## -భారీగా తరలివచ్చిన అభిమానులు..ప్రారంభ ఆఫర్‌లకు ఎగబడ్డ కస్టమర్లు

మంచిర్యాల, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర షాపింగ్ మాల్‌లో వెండితెర అందాల తార హనీరోజ్ సందడి చేసింది. ఆ షాపింగ్ మాల్ వారి సరికొత్త ప్రయానం పట్ట పరంపర ప్రత్యేక క్యాట్లాగ్ ప్రారంభోత్సవానకి వచ్చిన ఆమె అభిమానులకు కనువిందు చేసింది. సినితారను చూడటానికి స్థానికులు భారీగా తరలివచ్చారు. అనంతరం షాపింగ్‌మాల్‌లో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ పట్టు పరంపరలో మూడు ప్రత్యేకపట్టు చీరలను సరికొత్తగా ప్రారంభించారు. ప్రత్యేక పట్టు పరంపర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి రూ.2000/- కొనుగోలుపై రూ.500/- స్పాట్ క్యాష్ బ్యాక్, రూ.500/- విలువగల రెడీమబుల్ వోచర్, అంతేకాకుండా శారీస్, కుర్తీస్, డ్రస్ మెటీరియల్స్ మొదలైన వాటిపై ఎన్నో మెగా ఆఫర్‌లు ప్రకటించారు. దీంతో ఆఫర్‌లు దక్కించుకోవడం కోసం



కస్టమర్లు ఎగబడ్డారు. దీంతో షాపింగ్ మాల్ కస్టమర్‌లతో కిక్కిరిసి పోయింది.

**-అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు**

నాణ్యమైన వస్త్రాలను పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే ధరలతో అందించడం జరుగుతుందని ఆ షాప్ యాజమాని బొడ్డు రవి తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో పట్టుకు ఉన్న ప్రాముఖ్యత విశేషమైనదని అన్నారు. పట్టు యొక్క స్పర్శ మృధత్వం, చక్కదనం యొక్క అనుభూతని కలిగిస్తుందని దీనిని భారతీయ మహిళలు చాలా ఇష్టపడుతారని పేర్కొన్నారు. అదేవిధంగా కాంజీవరం, పటోలా వంటి సాంప్రదాయ పట్టుబట్టలలో ఉపయోగించే క్లిష్టమైన నేత, ఎంబ్రాయిడరీ పద్ధతులు జాతీయ నేత కార్మికుల విశిష్ట నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. పట్టుచీరల అందం శతాబ్దాలుగా భారతీయ సంప్రదాయాలలో ఒక భారంగా ఉందని, ఈ వారసత్వం గొప్ప సంస్కృతిని ప్రతి సందర్భంలోను ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. మంచిర్యాల, పెద్దపల్లి, బెల్లంపల్లిలో కస్టమర్ల ఆదరణను చూరగొన్న శ్రీ వెంకటేశ్వర షాపింగ్ మాల్ సరికొత్త ప్రయాణంలో పట్టు పరంపర ప్రత్యేక క్యాట్లాగ్ ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. ఈ పట్టు పరంపరలో మూడు ప్రత్యేక పట్టు చీరలను సరికొత్తగా ప్రారంభించినట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర షాపింగ్ మాల్ నాణ్యతని, విస్తారమైన రేంజ్‌ని, కాంపిటీటీవ్ ధరల్ని వాగ్దానం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం అధినేతలు మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పంచాయతీ సెక్రటరీలను బెదిరించడం అమానుషం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సెక్రటరీలను ఉద్యోగం నుంచి తీసివేస్తామని బెదిరింపులకు పాల్పడే చర్యలు చేయడం అమానుషమని బీజేపీ రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా పంచాయతీరాజ్ సెక్రటరీలు చేస్తున్న సమ్మెకు జిల్లా బీజేపీ నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం రావుల రాంనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారంతో మంగళవారం సాయంత్రం వరకు సమ్మె విరమించకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామనడం, పోలీసులను పంపించి అరెస్ట్‌చేసి కేసులు పెడతామని చెప్పి ఉద్యోగులను బెదిరింపులకు గురిచేయడం బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జీవో 29 ప్రకారం ప్రభుత్వమే నాలుగు సంవత్సరాల క్రితం ఒప్పంద ఉద్యోగాలకు భద్రత లేకుండా బెదిరింపులకు గురిచేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి మిమ్మల్ని తొలగించడం కాదు, ఐదు నెలల తర్వాత మీరే అతన్ని శాశ్వతంగా తొలగించాలని ఉద్యోగులకు సూచించారు. ఐదు నెలల తర్వాత భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వస్తుందని, రాగానే పంచాయతీ జూనియర్ పంచాయతీ సెక్రటరీల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిస్తూ క్రమబద్ధీకరిస్తామని అన్నారు. ఏ ఉద్యమానికైనా మీకు సంపూర్ణ మద్దతు ఇస్తామని, ఎటువంటి అరెస్ట్‌లకు భయపడమని అన్నారు. ఈ ప్రభుత్వం మెడలు వంచైనా తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు,. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, సీనియర్ నాయకులు న్యాయవాది అంజుకుమార్‌రెడ్డి, ముత్యంరెడ్డి, నారాయణరెడ్డి, తోట సత్యనారాయణ, అల్లం భాస్కర్, విజయ్, కొండా శ్రావణ్, సంతోష్ రాజ్, బాబా ఎన్నారై, నరేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు జనవిజ్ఞాన వేదిక మద్దతు

నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె మంగవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు జన విజ్ఞాన వేదిక మద్దతు ఇచ్చి సంఘీభావం తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఆకుల సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మంగళవారం రోజు సాయంత్రం 5 గంటల వకు అందరూ విధులకు హాజరు కావాలని డెడ్‌లైన్ ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌తో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అకుంఠిత దీక్షతో అందరూ ఏకమై మూకుమ్మడిగా సమ్మెను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి బెదిరింపులకు పాల్పడకుండా కనీసం తమను ఇప్పుడైనా రెగ్యులరైజేషన్ జీవో ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన జీవో వచ్చేంత వరకు సమ్మెను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, అంజుకుమార్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, సాగర్, లాయర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి పంచాయతీ కార్యదర్శులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి (జేపీఎస్, ఓపీఎస్ మృతిచెందిన వారి కోసం) తమ నిరసన తెలిపారు.

# గర్భిణీలకు పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

లోకేశ్వరం, ప్రభాతవార్త :

గర్భిణీలు పౌష్టిహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ సందీప్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా మంగళవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించారని, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ సుక్రోస్ ఇంజక్షన్ ఇచ్చామన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంతో తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రసవ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని గర్భిణీలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మహేష్‌బాబు,



ఫార్మసిస్ట్ మీనా, స్వప్న, ఆయూష్ రమణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో జామ్ కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండల ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కేజీబీవీ విద్యార్థులు ప్రతిభచూపారు. సారంగాపూర్ మండలం జామ్ కేజీబీవీ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో సోనీ విద్యార్థిని 949/1000, బైపీ సీలో సి.హెచ్. మనీషా 914/1000 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసిలో జి.మానస 424/470, బైపీసీలో ఎస్.మౌనిక 402/440 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 95 శాతం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, కాలేజీ కమిటీ సభ్యులు, అధ్యాపకులు అభినందించారు.

# కళాబృందంచే వడదెబ్బ, కంటి వెలుగుపై అవగాహన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రజలకు వడదెబ్బ, కంటి వెలుగు గురించి మంగళవారం కళాకారులు అవగాహన కల్పించారు. నర్సాపూర్ మండల కేంద్రంలో వడదెబ్బ నివారణ, కంటి వెలుగు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, ఉపాధిహామీ కూలీలు, గ్రామ సర్పంచ్, కళాకారులు తోట లక్ష్మణ్, జిల్లా కో ఆర్డినేటర్ కె.రఘునాథ్, సుదర్శన్, సుధాకర్, స్వామి, జితేందర్, తస్లీమా, మాధవి, రమేష్, రాజు,శ్రీలత, సాయి, బోల నర్సయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్‌లో కొనసాగుతున్న వీవోఏల సమ్మె

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందర వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 21వ రోజుకు చేరుకుంది. వీవోఏల సంఘం సభ్యులు మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం రూ.26000 చెల్లించాలని కోరారు. అదేవిధంగా సాధారణ భీమా, ప్రమాదభీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని వీవోఏలు తెలిపారు.

## నిర్మల్ వార్త

# కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్, అవర్గ, బాగాపూర్ గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ లోలం శ్యాంసుందర్ తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సిరిపురం రత్నాకర్‌రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సర్పంచ్‌లు కపిల్, భుజంగ్‌రావు, ఎంపిటిసి విజయసాయిరెడ్డి, డైరెక్టర్‌లు సోమ సుధీర్‌రెడ్డి, నరహరి పటేల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, నాయకులు కృష్ణారెడ్డి, విడిసి సభ్యులు భూమేష్, రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి

**- ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి**

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో రాజ్యాంగ గ్రంథాన్ని దేశంలోని ప్రతీ పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలని, అప్పుడే రాజ్యాంగం ప్రాముఖ్యత తెలుస్తుందని ధర్మ సమాజ్ పార్టీ సారంగాపూర్ మండల కో ఆర్డినేటర్ ప్రవీణ్ మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు సారంగాపూర్ మండల తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల గురించి సామాన్య ప్రజానీకం అడుగుతుందని తెలియజేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, సాయన్న, ముత్యం, వినోద్, విజయ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వరి నాటులో వెదజల్లే పద్ధతిని ప్రోత్సహించాలి : ఏఈవో ప్రవీణ్

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలో రైతు బంసోడే సంజయ్ వెదజల్లే పద్ధతి ద్వారా వేసిన వరి పంట పొలాన్ని మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారి వాఘ్మారే ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదజల్లే పద్ధతిలో వరి పంట వేయడం వల్ల రైతులకు కేజ్ వీల్, నాటువేసే కూలీ ఖర్చు, నారుమడి తయారీకి అయ్యే ఖర్చు ఎకరానికి రూ.8 వేల నుంచి 10 వేల వరకు ఆదా అవుతుందన్నారు. పంటసాగు సమయంలో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. రైతులు లాభసాటిగా మార్పడం కోసం వరినాటులో వెదజల్లే పద్ధతిని ప్రోత్సహించాలని కోరారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు బిజేపి మద్దతు

జన్నారం, ప్రభావార్త



పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు బిజేపి ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. జన్నారం మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయ ఆవరణలో మండలంలోని గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని నాలుగు రోజులుగు కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మంగళ వారం రోజున బిజేపి మండల శాఖ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోలి చందు మాట్లాడుతూ గ్రామలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులతో పాటు కలిసి ధర్నా, రాస్తారోకోలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచారిన. బూరగడ్డ జగన్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మురళి, బిజేవైఎం నాయకులు కొండపల్లి మహేష్, మాజీ మండల అధ్యక్షుడు వీరాచారి, బూత్ అధ్యక్షులు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ జూనియర్ అసిస్టెంట్‌కి శిక్షణ తరగతులు నిర్వహించిన జియం

మందమర్రి, ప్రభాతవార్త

మంగళవారం మందమర్రి ఏరియాలోని ఎంవిటిసిలో కొత్తగా ప్రమోట్ అయిన 50 మంది ఇంటర్నల్ జూనియర్ అసిస్టెంట్‌కి మందమర్రి జియం మోహన్ రెడ్డి, ఇండక్షన్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులు నాలుగు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఈ రోజు మందమర్రి ఏరియా ఎంవిటిసిలో 500 లీటర్ల ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏరియా జియం జి. మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంవిటిసిలో ఎంతోమంది సింగరేణి ఉద్యోగులు నూతనంగా ఉద్యోగం చేరేవారు ప్రతి రోజు శిక్షణ తరగతులు నిర్వమించడం జరుగుతుంది. కాబట్టి వారందరి కోసమని ప్లాంటును ప్రారంభించడం జరిగిందని ప్లాంటును ఎంవిటిసి అధికారులు సక్రమంగా వినియోగించుకోవాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ టు జియ రాజేశ్వర్ రెడ్డి, ఎంవిటిసి మేనేజర్ శంకర్, ఏరియా ఇంజనీర్ నాగరాజు, ఏరియా సేఫ్టి




అధికారి రవీందర్, ఏరియా డిజియం నరసింహరాజు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా స్టోర్ ఇంచార్జి పైడిశ్వర్, ట్రెనింగ్ ఇన్స్పెక్టర్ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గం చిన్నయ్య-జయతార పెళ్లిరోజు సందర్భంగా సాయిభోజన్

**-గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానం**

**-బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కార్యక్రమం**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య-జయతార దంపతుల పెళ్లిరోజున పురస్కరించుకుని బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పపత్రిలో మంగళవారం సాయిభోజన్ అన్నదానం నిర్వహించినట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని గర్భిణిలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయిభోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారం దరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ ఎంతగానో పాటుపడుతున్న దుర్గం చిన్నయ్య దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటం ఆగదు

**-ప్రజా పోరు యాత్రలో సీపీఐ నాయకులు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి అసెంబ్లి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ పార్టీ నిర్వీరామంగా పోరాటం కొనసాగిస్తుందని సీపీఐ మంచిర్యాల జిల్లా సెక్రటరీ రామడుగు లక్ష్మణ్‌లు తెలిపారు. గత నెల 22న ప్రారంభమైన సీపీఐ ప్రజా పోరు యాత్ర తాండూర్, భీమిని, నెన్నెల, వేమనపల్లి, కాసిపేట మండలాల నుంచి బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి పాత బెల్లంపల్లి గ్రామాల మాదుగా బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌కు మంగళవారం చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌లు సీపీఐ నియోజకవర్గ సెక్రటరీ రేగుంట చంద్రశేఖర్‌తో పాటు ఇతర నాయకులకు పూల మాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 22న తాండూర్ మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ప్రజా పోరు యాత్ర సందర్భంగా అనేక గ్రామలకు చేరుకోగా ప్రజలు ఎక్కడ చూసినా పోరు యాత్రకు బ్రహ్మరథం పట్టరాని వారు తెలిపారు. అడుగడుగునా ప్రజలు నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలు విన్నవించారని ఆయన తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు చాల తీవ్రమైన ఇబ్బందులకు గురువతూన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా రాష్ట్ర సమితి సభ్యులు పల్లె నర్సింహ, చిప్ప నర్సయ్య, బొల్లం పూర్ణి, మేకల దాసు, మామిడాల రాజేశం, ఎళ్తూరి శంకర్, గుండా చంద్రమాణిక్యం, కె.బాపు, ఆడెపు లక్ష్మీనారాయణ, కొంకుల రాజేష్, బియ్యాల ఉపెందర్, గుండా ప్రశాంత్, సింగరావు భరత్, సాలిగామ సంతోష్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రజలకు ఉచితంగా ఇవ్వాలి

కన్నెపల్లి, ప్రభాతవార్త

కన్నెపల్లి మండల కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు జంగంపల్లి రామస్వామి మహారాజ్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజలందరికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదనంతరం తాను మాట్లాడుతూ ఈ దేశాన్ని నడిపిస్తున్న భారత రాజ్యాంగం అలాంటి గ్రంథం పట్ల నూటికి తొంభై శాతం ప్రజలకు అవగాహన లేకనే ప్రజా స్వామ్యం విఫలమై పోతుం దని, దీనివల్ల ప్రజా జీవితం అన్ని రంగాల్లో అభివృద్ధి లేక అదోగతి పాలవుతున్నారని, కావున ప్రజలందరికి భారత రాజ్యాంగం ఉచితంగా ఇవ్వా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి చంద్రశేఖర్, గోమాస డాగయ్య, వెంకటేష్, భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

## మల్టిపర్పస్ వర్కర్ల సమ్మె విరమణ

జన్నారం, ప్రభాతవార్త



మల్టీ పర్పస్ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె విరమణ చేశారు. జన్నారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ మల్టిపర్పస్ వర్కర్లు ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని నాలుగు రోజులుగా మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం రోజున విరమణ చేస్తున్నట్లు ఎంపిడివో అరుణరాణి, ఎంపివో రమేష్‌లకు కార్మికులు విరమణ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మల్టిపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ చర్యలు పాటిస్తూ విధులు నిర్వహించాలి

మందమర్రి, ప్రభాతవార్త



మంగళవారం నిర్వహించిన డైరెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడుతూ అనుక్షణం రక్షణతో విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థను జీరో యాక్సిడెంట్‌గా నిలపాలని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా ఎన్.బలరాం, ఈ అండ్ ఎం.డి సత్యనారాయణ రావు, ఆపరేషన్స్ ఎన్ వి కె శ్రీనివాస్, పి.పి జి. వెంకటేశ్వర రెడ్డి, జియం సేఫ్టీ కే. గురువయ్య, పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలం ఉపరిత గనులలో తీసుకోవలసిన జాగ్రత్తలను తు.చ తప్పకుండా పాటించాలని అందుకు కావలసిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఒక చిన్న ప్రమాదం కూడా జరగకుండా పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని ఏరియాలో జియంలతో పాటు సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జియం జాన్ ఆనంద్ ఎస్‌వో టు జియం రాజేశ్వర్ రెడ్డి, కెకెఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఆర్‌కె ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరాజు, కాసిపేట ఏజెంట్ రాజేందర్, కెకె గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఎసన కె గ్రూప్ ఏజెంట్ విజయప్రసాద్, మందమర్రి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కులు అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలంలోని దంతన్‌పల్లి, ఉట్నూర్, లక్కాం, శ్యామ్ పూర్‌లో ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ పర్యటించారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ 105 చెక్కు లను అందజేశారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా పేదింటి ఆడబిడ్డకు మేనమామగా నిలబడి ప్రతి పని ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంతురావు, వైస్ ఎంపీపీ దౌలె బాలాజీ పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు


పెద్దింటి సాయి రక్షిత్ (10 జీపిఏ)


గ్రరెపెల్లి వినయ్ సాయి (9.8 జీపిఏ)


మెకార్తి శ్రీ హర్షిత (9.8 జీపిఏ)


దోమల సుజీత (9.8 జీపిఏ)


వెంగల నిత్య శ్రీ (9.8 జీపిఏ)


కోటె సాయికృష్ణ (9.8 జీపిఏ)

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోటలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కబనర్చినట్లు పాఠశాల కరెస్పాడెంట్ దోమల సురవర్ధన్, డైరెక్టర్ దోమల వేద ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌లు తెలిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థి పెద్దింటి సాయి రక్షిత్‌కు 10 జీపిఏ వచ్చినట్లు వారు తెలిపారు. 5 గురు విద్యార్థులు దోమల సుజిత, మెకార్తి శ్రీ హర్షిత, గ్రరెపల్లి వినయ్ సాయి, వెంగల నిత్యశ్రీ, కోటె సాయి కృష్ణలకు 9.8 జీపిఏ సాధించారని, ఇద్దరు విద్యార్థులకు 9.7 జీపీఏ, ముగ్గరు విద్యార్థులకు 9.5 జీపీఏ, మరో ముగ్గరు విద్యార్థులకు 9.3 జీపీఏ, ఇద్దరు విద్యార్థులకు 9.2 జీపీఏ, మరో ఇద్దరు విద్యార్థులు 9.0 జీపీఏ సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాడెంట్ దోమల సురవర్ధన్, డైరెక్టర్ దోమల వేద ప్రవీణ్, పాఠశాల ప్రిన్సి పల్ శ్రీనివాస్‌లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని జంబుగ గ్రామ సమీపంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రకానికి రూ. 2060, సాధారణ రకానికి క్వింటాళ్లకు రూ. 2040 మద్దతు ధర అందజేస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే వరిధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు సిద్దిక్, ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, వైస్ ఎంపిపి స్వదేశ్ శర్మ, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, ఏడీఏ మనోహర్, కాగజ్‌నగర్ మండల వ్యవసా యాధికారి జి.రామకృష్ణ, మార్కెట్



కమిటి డైరెక్టర్ ధర్ని రామన్న, నానాజీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, ధన్‌రాజ్, మల్లేష్, రాజన్న, తిరుపతి, రంగయ్య, గ్రామస్థులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు .

## టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందేలా చూడాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



ఇంటర్మీడియెట్‌లో టాపర్లుగా నిలిచిన జిల్లా విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందేలా చూడాలని డీఐఈఓ శ్రీధర్ సుమన్ కళాశాల ప్రిన్సిపాళ్లకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మాధ్యమిక విద్య కార్యాలయంలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ జూనియర్ కళాశాలల్లో జిల్లా స్థాయిలో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థుల్లో 4000 మంది పరీక్షలు హాజరు కాగా 3249 మంది ఉత్తీర్ణులయ్యారని 81 శాతం ఉత్తీర్ణతతో కుమ్రం భీం జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలల టాపర్లుగా పలువురు విద్యార్థులను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. అత్యున్నత ప్రతిభ కనబర్చిన వారిలో ఎంజేపి కళాశాల విద్యార్థిని దీపిక బిస్వాస్ (985), త్రిష(984), ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థి యశశ్రీ(976), సుప్రియ(971) ప్రభుత్వ జూనియర్ కళాశాల జైనూర్ విద్యార్థి పెందూర్ రాజు (973), ప్రభుత్వ జూనియర్ కళాశాల కాగజ్‌నగర్ విద్యార్థి పవన్ కళ్యాణ్ (969) మార్కులతో అత్యున్నత మార్కులు సాధించినట్లు తెలియజేశారు. కళాశాల వారిగా జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరికి త్వరలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తగిన పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు జాతీయ మెరిట్ స్కాలర్‌షిఫ్ మరియు ఇన్‌స్పైర్ తదితర స్కాలర్ షిప్‌లు పొందవచ్చని సూచించారు .అనంతరం ఇంటర్ ఫలితాల్లో కుమ్రం భీం జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాల సిబ్బంది, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల చొరవతో అగ్ని ప్రమాద బాధితులకు అండగా దాతలు

*కౌటాల, ప్రభాతవార్త :*

ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ముత్తంపేట గ్రామానికి చెందిన బెండరే వాగు, బెండారె నాందేవ్ కుటుంబాలకు అండగా దాతలు నిలుస్తున్నారు. ఇటీవల జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ సూచనతో కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌లు సహాయం చేయగా మరికొంత మంది దాతలు అండగా నిలిచారు. బుధవారం కౌటాలకు చెందిన సిద్ధార్థ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ గ్రామీణ విత్రక్ రెండు కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ తనవంతుగా అందించారు. బియ్యం, నిత్యవసరాలు బట్టలు అందజేసేందుకు ముందుకువచ్చారు. సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి బాధిత కుటుంబాలకు అందించారు. ఆయనతో పాటు సిర్పూర్(టి)కి చెందిన హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ విత్రక్ ఖుర్షిద్ అహ్మద్ కూడా బియ్యం నిత్యావసర సరుకులు అందించారు. శీర్ష గ్రామానికి చెందిన ఎగ్గే బీరయ్య, 25 కిలోల బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. దాతలు చేసే సహాయంతో రెండు కుటుంబాలు నిలబడితే ఎంతో మేలు చేసిన వాళ్లు అవుతారని ఈ సందర్భంగా సీఐ సాదిక్ పాషా అన్నారు. దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి సాయం చేయాలని కోరారు. గ్రామస్థులందరూ తమ వంతు సాయంగా తాత్కాలికగా ఇల్లు



కట్టించేందుకు కృషిచేస్తున్నామని సర్పంచ్ ఆది శ్రీనివాస్ మాలి సంఘం రాష్ట్రక ఆర్యదర్శి ఆదే వసంత్‌రావు చెప్పగా వాళ్లను సీఐ సాదిక్ పాషా, ప్రవీణ్‌కుమార్‌లు అభినందించారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## మొబైల్ ఫోన్ రికవరి చేసిన పోలీసులు

*సిర్పూర్ (టి), ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని డౌనల్ ఏరియాకు చెందిన బత్తుల చంద్రశేఖర్ కొన్ని రోజుల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకోగా బుధవారం ఎస్ఐ దీ కొండ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు సెల్‌ఫక్షన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు. ఎస్ఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు తమ సెల్‌ఫోన్‌ల ఐఎంఈఐ నంబర్లతో గుర్తిస్తామని తెలిపారు. ప్రజలు ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్‌ను సంబంధిత వెబ్‌సైట్‌లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని తెలిపారు. అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్‌ని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## పాలిసెట్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన ప్రొఫేసర్ సురేష్‌బాబు

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*





కాగజ్‌నగర్ పట్టణంలోని డివిజన్ రిసోర్స్ సెంటర్ కాగజ్‌నగర్‌లో నిర్వహించబడుతున్న పాలిసెట్ ఫ్రీ కోచింగ్ సెంటర్‌ని స్కూల్ లీడర్షిప్ కోఆర్డినేటర్ ప్రొఫేసర్ సురేష్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ఈ ఫ్రీ కోచింగ్ సెంటర్ పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా కుమ్రం భీం జిల్లా విద్యాశాఖ ఏర్పాడు చేసిన కోచింగ్ సెంటర్ రాష్ట్రంలోని మిగితా జిల్లాలో నిర్వహించడానికి ప్రేరణగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జిపిఏ 9 పైన సాధించిన విద్యార్థులకు ఎస్ఎస్‌సి, ఇంటర్నెట్ మెమోలులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ కోఆర్డినేటర్ కటుకం మధుకర్, కో కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, మామిడాల శ్రీశైలం, తోడూరు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మామిడాల తిరుపతయ్య, దుర్గమ్మ, రాజ్‌కమలాకర్‌రెడ్డి, కిరణ్‌లు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

*జైనూర్, ప్రభాతవార్త :*



గ్రామీణ ప్రాంతం విద్యార్థులు ఉన్నత చదువులు రాణించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పెందూర్ రాజుకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచిగా చదువుకొని జిల్లా టాపర్‌గా నిలవడంపై అభినందించారు 973 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణం అని కొనియాడారు.

## జైనథ్ ప్రభుత్వ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్‌లో 100-శాతం ఉత్తీర్ణత

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూరిబా గాంధీ ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో బాలికలు ప్రథమ స్థానంలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జైనథ్ కేజీబీవీ ప్రిన్సిపాల్ వీణకుమారి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో సీఈసీలో 27లో 27 మంది, ఎంపీహెచ్‌డబ్ల్యూలో 36లో 36 మంది విద్యార్థినిలు 100శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో స్ఫూర్తి 500 మార్కులలో 476 మార్కులు సాధించగా ఆర్ అక్షయ 476 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీలో 25 మంది విద్యార్థులలో 25 మంది ఎంపీహెచ్‌డబ్ల్యూలో 35 మంది విద్యార్థులలో 35 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు. దీంతో పాటు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మౌనిక తొమ్మిది వందల నలబై నాలుగు (944) మార్కులు, రోషిని, సూర్యకళ 943 మార్కులు సాధించారు. అలాగే మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌తో పాటు బీపీసీలో వైష్ణవి 986 మార్కులు, రితీక 984 మార్కులు, బి కల్పన 453 మార్కులు, టి సృష్టి 453 మార్కులు, ఏ రీచా 456 మార్కులు ఎంపీసీ గ్రూపులో మార్కులు సాధించి మోడల్ స్కూల్ 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జైనథ్ ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జావిద్ అహ్మద్ తెలిపారు

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## టీల వేడుకకు ఎమ్మెల్యే రేఖశ్యామ్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని శ్యామ్ నాయక్ తండా హిరాపూర్‌లో జరిగిన పవర్ రామారావు కుమారుడి టీల వేడుకకు ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్‌నాయక్ హాజరై ఏఆర్ఎస్ చిరు కానుకను అందించి నూతన వరుడికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట స్థానిక మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ ఫలితాల్లో తలమడుగు మండలానికి చెందిన కస్తూరిభా గాంధీ విద్యాలయం బాలికలు ఫలితాల్లో అద్భుతాలు సృష్టించారు. తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకున్న ఆదివాసీ గిరిజన ముద్దుబిడ్డ భీంపూర్ మండల్ గొల్లగట్ తాంసి గ్రామానికి చెందిన ఎన్ లాసిక ఇంటర్మీడియట్ సెకండీయర్ ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోని అన్ని కేంద్రాల నుంచి మొదటి స్థానంలో లసిక 1000/968 మార్కులు తెచ్చుకొని కేజీబీవీ తలమడుగు మండలానికి ప్రత్యేక పేరుని తీసుకొచ్చినందుకు స్థానిక సర్పంచ్ తలమడుగు మండల ప్రజా ప్రతినిధులు అధికారులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సువర్ణ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవిద్యార్థితితో పాటు కేజీబీవీ లింగి కళాశాలలో చదువుకున్న నవ్య 948, కళ్యాణి 927, ఫస్ట్ ఇయర్‌లో నవ్య 419, కీర్తన 411, షాలిని 395, కేజీబీవీ తలమడుగు మొత్తం ఫలితాల ఫస్ట్ ఇయర్ శాతం 98శాతం సెకండ్ ఇయర్ 96శాతం రావడంపై పలువురు ప్రశంసలు కురిపించారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విభాగం నుంచి పి. వైష్ణవి 968 మార్కులు, ఎంపీసీ విభాగం నుంచి కె. నిఖిత 937 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో బైపీసీ విభాగంలో అంజలి 384 మార్కులు, ఎంపీసీ విభాగంలో 428 మార్కులు సాధించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం నుంచి బైపీసీ విభాగంలో బల్దార్ 946 మార్కులు, ఎంపీసీ విభాగంలో గాదె ప్రణతి 907 మార్కులు, సీఈసీ విభాగంలో సునీల్ 854 మార్కులు, మొదటి సంవత్సరం నుంచి బైపీసీ విభాగంలో అభినయ శ్రీ 380 మార్కులు, ఎంపీసీ విభాగంలో మౌనిక 407 మార్కులు, సీఈఓ విభాగంలో గిరిజ 314 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ తరణా సభాన్నం, కేజీబీవీ ఎస్ఓ రజిత, సిబ్బంది అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శులకు బీజేపీ మద్దతు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నెరవేదిక సమ్మెకు భారతీయ జనతా పార్టీ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం సమ్మె శిబిరంలో పాయల్ శంకర్ మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానాన్ని కూడా నెరవేర్చుకోలేని అసమర్థ ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని అన్నారు. న్యాయమైన పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఎ. నగేష్, దినేష్ మటోలియా, ముకుంద్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ గ్రంధంను ప్రతి పౌరునికి పంపిణీ చేయాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ గ్రంథంను ప్రతి పౌరునికి పంపిణీ చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు శ్రీకాంత్ మహారాజ్, దేవేందర్ మహారాజ్, సీహెచ్ రంజిత్, జి. గంగయ్య, షేక్ బాబు, సుద్దాల లక్ష్మణ్, జి. సతీష్, ఒరగంటి రాజేశ్వర్, నరేష్, మంత్రి సుధాకర్; గజ్జెల లక్ష్మణ్, గంగాధరి, రవీందర్, కోలపురి సాయి, సెల్కె రామారావు, అశోక్, రౌట్ల సాయి, నాగరాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన హేర్లీ ప్రకాష్ హార్ట్ ఎటాక్ వచ్చి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి మంగళవారం వారి నివాసానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ వెళ్లి ప్రకాష్‌ను పలకరించి ఆరోగ్యవిషయంలో తగు సూచనలు జాగ్రత్త తెలిపారు. ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పించారు. వారి వెంట స్థానిక మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఐకేపీలో పని చేస్తున్న వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఐకేపీలో పని చేస్తున్న విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకేపీ వీఓఏల నిరవదిక సమ్మెలో భాగంగా భిక్షటన చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామస్థాయిలో 17,606 మంది వీఓఏలు, గ్రామ సంఘాలకు సహాయకులుగా పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఐకేపీ, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వీఓఏల సంఘం మండల ప్రధాన కార్యదర్శి వావల్కర్ జైపాల్, ఉపాధ్యక్షుడు కోట్నాక్, బారికరావు, వీవోఏలు మోరె చంద్రకాంత్, గాయక్ వాడ్ శివాజీ, రాజకుమార్, విజయ్, గోపాల్, రాందాస్, ఉమా, జానికి, జలదేవి, మహేశ్వరి, నందిని, సునీత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రతి ఇంట్లో సిరి సంపదలు

**- ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రతి ఇంట్లో సిరిసంపదలు తీసుకొచ్చి ప్రతి రోజు సంతోషంగా ఉండేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన నిరుద్యోగ సందర్భంగా సభలో ప్రియాంక గాంధీ పథకాలు తొలి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు రూ.4వేల భృతి, నిరుద్యోగుల కోసం 7 జోన్లలో ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్‌లు, ప్రయివేట్ కంపెనీలో తెలంగాణ యువతకు 75శాతం రిజర్వేషన్, 18 ఏండ్లు పూర్తి చేసుకున్న చదువుకోనే ప్రతి యువతికి ఎలక్ట్రికల్ స్కూటీ, యువతకు రూ.10లక్షల వరకు వడ్డీ లేని రుణాలు వీటిని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన మరుక్షణమే అమల్లోకి వస్తాయని ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

లక్సెట్టిపేట, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ మహాత్మా జ్యోతి బాపులే గురుకుల బాలుర, ప్రభుత్వ గురుకుల బాలిక, కేజీబివి కళాశాలల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాలల ప్రిన్సిపల్స్ గౌతమ్ కుమార్ రెడ్డి, లలిత కుమారి, కవితలు ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతి బాపులే విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఏంపీసీలో గణేష్ 989 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్, రజని కుమార్ 974, అభిషేక్ 971 అదేవిధంగా బైపీసీలో అంజన్న 973, అసిఫ్ 964 అదేవిధంగా సీఈసీలో నితిన్ కుమార్ 935, కార్తిక్ 932 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఛత్రపతి 453, మహేష్ 453, బైపీసీలో శ్రీకర్ 424, వికాస్ 421 అదేవిధంగా సీఈసీలో జగదీష్ 447, భార్గవ్442, తేజ 438 మార్కులు సాధించినట్లు తెలిపారు. గురుకుల బాలికల కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థులు లిఖిత శ్రీ ఎంపిసీలో 988, గాయత్రి బైపీసీలో 985, శృతి ఒకేషనల్‌లో 989 మార్కులు అదేవిధంగా జూనియర్ ఇంటర్‌లో మల్లేశ్వరి ఎంపిసీలో 464, రంజిత బైపీసీలో 433, అలేఖ్య ఒకేషనల్‌లో 496 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ లలిత కుమారి పేర్కొన్నారు. అదేవిధంగా కేజీబివి కళాశాల విద్యార్థులు సౌజన్య ఎంపీసీ 979, శ్రావణి 979, సంగీత బైపీసీలో 968, సారిక 953 మార్కులు, అదేవిధంగా జూనియర్ ఇంటర్‌లో సంకీర్తన ఎంపీసీలో 459, పూజిత 454, నక్షత్ర బైపీసీలో 365 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కవిత పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బెల్లంపల్లిలో నేడు ప్రజా పోరు

# యాత్ర ముగింపు సభ

### -హాజరుకానున్న జాతీయ నేత చాడ వెంకటరెడ్డి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని జరిగే ప్రజాపోరు యాత్ర ముగింపు సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ స్టేట్ సెక్రటరీ చాడ వెంకటరెడ్డి హాజరవుతున్నట్లు సీపీఐ జిల్లా సెక్రటరీ రామడుగు లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత నెల 22న తాండూరు మండల కేంద్రం నుంచి ప్రారంభమైన సీపీఐ ప్రజాపోరు యాత్ర ఏడు మండలాలు ఒక మున్సిపాలిటీ వరకు కొనసాగిందని తెలిపారు. ఈ యాత్ర ముగింపు సభ బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్, వాసిరెడ్డి సీతారామయ్యలు పాల్గొంటారని ఆయన తెలిపారు. పార్టీ అనుబంధ సంఘాల జిల్లా పట్టణ, మండల నాయకులు కూడా హాజరు కావాలని ఆయన కోరారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన సీపీఐ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, జిల్లా రాష్ట్ర నాయకులు చిప్పనర్సయ్య, బొల్లం పూర్ణిమ, ఆడెపు లక్ష్మీనారాయణ, ఏల్తురి శంకర్, గుండా చంద్ర మాణిక్యం, మామిడాల రాజేశం, సాలిగాం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



యువకులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈనెల 15 నుండి మండల స్థాయిలో నిర్వహించ తలపెట్టిన సీఎం కప్ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహణ కమిటితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు మండల స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వమించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా యువతీ యువకులకు అథ్లెటిక్స్, కబడ్డీ కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, పురుషులకు ఫుట్‌బాల్ పోటీలు నిర్వమించడం జరుగుతుందని తెలిపారు. నిర్వహణ కమిటి ఏర్పాట్లు చేయాలని పకడ్బందీగా పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు ఎంపిడిఓ శశికళ, తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఎస్ఐ రమేష్, శిక్షకుడు రాకేష్ పాల్గొన్నారు.

## పట్టణాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాం

### - ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గత ప్రభుత్వాల పాలనలో నిరాదరణకు గురైన ఆదిలాబాద్ పట్టణాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని, కోట్లాది రూపాయల నిధుల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజల ఇబ్బందులను దూరం చేస్తున్నామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలో 21వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ముందుగా ముప్పై లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్లు కొండ మీన గణేష్; పందిరి భూమన్న, నాయకులు మెట్టు ప్రహ్లాద్, గాజు రాథోడ్ పాల్గొన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని మోతిరాం గూడెంకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మెస్రం సోనిరావు ఇటీవలే మృతి చెందారు. మంగళవారం వారి నివాసానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సారంగాపూర్‌లో స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్ 2పై శిక్షణ

సారంగాపూర్, ప్రభాతవార్త :



అధికారులు స్వచ్ఛభారత్ మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపిపి మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు శిక్షకులు మధుమిత , అబుజర్‌లు స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ఫేజ్ 2 కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ప్రతీ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వాడకం వల్ల స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. అలాగే ప్లాస్టిక్ రహిత గ్రామంగా నివారణ చర్యలు చేపట్టి గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో సంతోష్‌రెడ్డి, ఎంపిడివో సరోజ, ఎంపివో తిరుపతిరెడ్డి, ఏపిఓ లక్ష్మారెడ్డి, ఏపిఎం మాధురి, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తిర్యాని కళాశాలలో

# 87శాతం ఉత్తీర్ణత

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరిక్షల్లో 87శాతం మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు తెలిపారు. ద్వితియ సంవత్సరం మొత్తం 79 మంది విద్యార్థులు పరిక్షలకు హాజరుకాగా 69 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. కాగా ఎంపిసి గ్రూపుకు చెందిన డి అనూష 963 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది, అలాగే ప్రథమ సంవత్సరం పరిక్షలకు మొత్తం 93 మంది విద్యార్థులు హాజరుకాగా 76 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఇందులో ఎంపిసి గ్రూపుకు చెందిన హరియంత్ అత్యధికంగా 431 మార్కులు సాధించాడని ఆయన పేర్కొన్నారు. కాగా అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు అభినందించారు. అలాగే ఉత్తీర్ణులు కాని విద్యార్థులు నిరాశ చెందకుండా త్వరలో నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరిక్షలకు సిద్ధం కావాలని ఆయన కోరారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలల్లో బెల్లంపల్లి

# సిఓఈ ముందంజ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సిఓఈ) బెల్లంపల్లి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సిలివేరు వినయ్ 969 మార్కులు, బైపీసీ విభాగంలో మల్లెపూల సాయితేజ 954 మార్కులతో కళాశాల టాపర్స్‌గా నిలిచారు. బైపీసీలో 31 మందికి 31 మంది పాసై 100శాతం ఫలితాలు సాధించగా ఎంపీసీలో 32 మందికిగాను 31 మంది పాసై 97 శాతం ఫలితాలు సాధించారు. మొత్తం 63 మందికిగాను 57మంది ఏ గ్రేడ్, నలుగురు బిగ్రేడ్ సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో గొల్ల బలరాముడు 470 మార్కులకుగాను 464 మార్కులు, బైపీసీ విభాగంలో మూడ్ సాయికిరణ్ 440 మార్కులకుగాను 410 మార్కులతో కళాశాల టాపర్స్‌గా నిలిచారు. మొత్తం ప్రథమ సంవత్సరంలో 70మందికిగాను 41 మంది ఏ గ్రేడ్, 17 మంది బి గ్రేడ్, 6 మంది సి గ్రేడ్ సాధించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 50 మంది విద్యార్థులు ఫిజిక్స్‌లో అరవైకి అరవై(వందశాతం) మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఐనాల సైదులు కళాశాల టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను కళాశాలలో పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

## రామయజ్ఞ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

జన్నారం, ప్రభాతవార్త



రామయజ్ఞ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ హాజరయ్యారు. జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఉన్న శ్రీరామ ఆలయంలో మంగళవారం రోజున నిర్వహించిన శ్రీరాయ యజ్ఞ కార్యక్రమానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ప్రజలందరికి ఎల్లప్పుడు శ్రీరామరక్ష ఉండాలని దేవుణ్ణి ప్రార్థించారు. అనందరం హనుమాన్ దీక్ష స్వాముల అన్నవితరణ కార్యక్రమానికి 10వేల రూపాయలు అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూతరి వినయ్, మునవర్ అలీ, శీలం రమేష్, భరత్ కుమార్, గోట్ల రాజేష్ యాదవ్, సంతోష్, జన్నారం మండల ప్రజాప్రతినిధులు నాయకులు, హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.